ప్రజాశక్తి
సోమవారం 17 జులై 2023 8 పేజీలు




ప్రకాశం బాపట్ల



స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. పుల్లలచెరువు మండల పరిధిలోని శతకోడు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గడప గడపకూ తిరిగి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్లలో నవరత్నాల పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు జరిగిన మేలును వివరించారు. అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందనట్లయితే తెలియ జేయాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇన్ని పథకాలు అమలు చేసినప్పటికీ ఏ ఒక్క పథకంలోనూ అవినీతి జరిగిన దాఖలాలు లేవని, ఇదే పారదర్శకతకు నిదర్శనమన్నారు.

ముగ్గురు మోసగాళ్లు ఒక్కటైనా..

అధికార దాహంతో ముగ్గురు మోసగాళ్లు (చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్) ఒక్కటైనా సిఎం జగన్‌ను ఎదుర్కోలేరని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమం అందుతుంటే తట్టుకోలేక ఆ ముగ్గురు ప్రజలను తప్పుదోవ పట్టించి శాంతిభద్రతకు విఘాతం కల్గించాలని చూస్తున్నారని తెలిపారు.

నాలుగేళ్లలో 99.5 శాతం హామీల అమలు..

నాలుగేళ్ల పాలనలో 99.5 శాతం హామీలు అమలు చేసిన ఏకైక సిఎం జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. సమస్యలను స్వయంగా గుర్తించి సత్వర పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్టోర్ రూంకే పరిమితమయ్యేవని తాము అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శక పాలన అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బివి. సుబ్బారెడ్డి, ఎంపిపి మందా లాజర్, జడ్‌పిటిసి వాగ్యా నాయక్, ఎంపిటిపి లింగంగుంట్ల రాములు, సచివాలయ మండల కన్వీనర్ దోమకాళ్ల వెంకటేశ్వర్లు, డిఎల్‌డిఒ సాయికుమార్, తహశీల్దారు దాసు, ఎంపిడిఒ మరియదాసు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

'కొండపి'లోకి నారా లోకేష్

- బస కేంద్రం వద్ద నేతల ఘనస్వాగతం
- నేడు మాలపాడు నుంచి పాదయాత్ర ప్రారంభం



నారా లోకేష్‌తో ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం రాత్రి కొండపి నియోజకవర్గంలోకి ప్రవేశించారు. పొన్నలూరు మండల పరిధిలోని మాలపాడు వద్ద జిల్లా నేతలు లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి, నియోజకవర్గ కీలక నేత దామచర్ల సత్య, ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్, బీసీ జనార్ధన్, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, మన్నెరవీంద్ర, ఎం.ఎం. కొండయ్య పలువురు జిల్లా నేతలు స్వాగతం పలికారు. కందుకూరు నియోజకవర్గం లోని వలేటివారిపాలెంలో బహిరంగ సభలో మాట్లాడిన లోకేష్ అక్కడ నుంచి పాద యాత్రను కొనసాగించారు. మార్గమధ్యలో రైతులు, వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడారు. పొన్నలూరు మండలం మాలపాడులో రాత్రికి బస ఏర్పాటు చేశారు. ఇక్కడ నుంచి సోమవారం సాయంత్రం పాదయాత్రను ప్రారంభిస్తారు. ఇందుకోసం ఎమ్మెల్యే స్వామి, సత్య అన్ని ఏర్పాట్లు చేశారు. మాలపాడు నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది. ఈ రూటులో చెంచుపాలెంలో స్థాని కులతో సమావేశం ఏర్పాటు చేశారు. మూం-ారిపాలెం వద్ద జనంతో లోకేష్ మాట్లా డతారు. మాలె పాడులో పాడిరైతులు, స్థానికులతో మాట్లాడతారు. మాలెపాడు వాటర్ ట్యాంకు వద్ద పిచ్చిగుంట సామాజిక వర్గీయులతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుంటారు. చుండిమడుగు వాగులో శింగరాయకొండ మండల వాసులతో సమావేశం అవుతారు. తిమ్మపాలెం వాటర్ ట్యాంకు వద్ద క్రిస్టియన్‌లతో సమావేశం కానున్నారు. ఇదేగ్రామంలో వైసిపి ప్రభుత్వ బాధితులతో భేటీ ఏర్పాటు చేశారు. అంకిరెడ్డిపాలెం, బోగనంపాడు గ్రామల్లోనూ స్థానికులతో సమావేశాలు పెట్టారు. చెరుకువారిపాలెంలో ఉపాధిహామీ కూలీలతో సమావేశం అవుతారు. రాత్రి 10 గంటల సమ యంలో చెరువుకొమ్ముపాలెంలో జరుగుమల్లి మండల వాసులతో భేటీ అవుతారు. అక్కడ నుంచి చెరుకూరివారి పాలెంలో ఏర్పాటు చేసిన బస కేంద్రానికి చేరుకుంటారు. నియోజకవర్గంలోని వివిధ మండలా నుంచి ఆయా వర్గాల ప్రజానీకాన్ని ఎంపిక చేసిన ప్రాంతాలకు వచ్చే ఏర్పాట్లు కూడా చేశారు. నారా లోకేష్‌కు జిల్లా నేతలు ఘనంగా స్వాగతం పలికారు.సరిహద్దు నుంచే కార్యకర్తలు, నేతలు ఆయన వెంట పాదయాత్రలో తరలివచ్చారు.



లోకేష్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

అధికార పార్టీ అండతో...

అడ్డదిడ్డంగా ప్రకటనలు

- అధికారుల వివాదాస్పద నిర్ణయాలు
- సూర్యలంకలో పేదల గుడిసెల తొలగింపు
- చీలు రోడ్డు కేంద్రంగా రాజకీయం



బాపట్లలోని చీలు రోడ్డు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్లలో అధికార అండతో అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదం మారు తున్నాయి. ఇటీవల వరుసగా చోటు చేసుకుంటున్న ఘటనల్లో అధికార పార్టీ నేతల హస్తముంది. అందువల్లే అధికారులు అడ్డదిడ్డంగా పనులు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సూర్యలంక సముద్రతీరంలో ఉంటున్న పేదలకు చెందిన గుడిసెలను ఇటీవల అధికారులు కూల్చివేశారు. బాధితుల్లో ఒకరిద్దరూ పల్లెకారులు కాగా మిగతా వారంతా ఎస్‌టి సామాజికవర్గానికి చెందినవారే. పర్యాటక రంగ అభివృద్ధి పేరుతో ఏళ్లతరబడి గుడిసెలు వేసుకుని చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న వారి తరిమికొట్టే ప్రయత్నాలు జరిగాయి. ఎలాంటి ముందస్తు సమాచారం, ప్రత్యా మ్నాయ వసతి చూపకుండానే వర్షంలోనే గుడిసెలను తొలగించారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నేతలు ఈ చర్యను ముక్తకంఠంతో ఖండించారు. దీంతో అధికారులు వెనక్కి తగ్గారు. పర్యాటక రంగ అభివృద్ధి పేరుతో అధికార పార్టీత నేతలు తీరంలోని భూములను లీజు పేరుతో చౌకగా దక్కించుకునే ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలోనే అధికారులు పేదల

▶ 2లో

రేషన్‌లో 'కంది' పోయింది

- కంది పప్పు సరఫరా నిలిపివేత
- పేదలపై ప్రతినెలా రూ. 5.5 కోట్ల భారం



ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నిరుపేదల ఇళ్లలో రేషన్ బియ్యం ఉంటే చాలు అన్నం వండుకుని గిద్దెడు కందిపప్పుతో పప్పుచారు కాసుకుంటే ఆ రోజు గడిచిపోతుంది. నిత్యా వసరాలు కొండెక్కి కూర్చున్నాక రేషన్ సరకుల్లో బియ్యం తీసుకున్నా లేకున్నా పంచదార, కంది పప్పులను పేద, మధ్య తరగతి లబ్ధిదారులు క్రమం తప్పకుండా తీసుకుంటున్నారు. నెలలో అవి ఉన్నంత వరకు కొంత నిశ్చింతగా -ానే సంసార నౌక సాఫీగా సాగిపోతుంది. వంటింట్లో అవి నిండుకున్నాయో బజార్లో కొనాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిందే. పేదల భోజనానికి అంతగా ఉపయోగపడే కందిపప్పు పంపిణీకి గత మూడు నెలల నుంచి ప్రభుత్వం చెక్ పెట్టింది. బియ్యం, పంచదార మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది.

భగ్గుమన్న ధర..

నెలరోజుల కిందటి వరకూ కందిపప్పు కిలో రూ.120ఉంది. ఇప్పుడు ఒక్కసారిగా రూ.170 చేరింది. ప్రకాశం జిల్లాకు ఎక్కువగా నాగపూర్ ప్రాంతం నుంచి, గుంటూరు, రాయలసీమ జిల్లాల నుంచి కందిపప్పు సరఫరా అవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా కందిపప్పును ఒకే

▶ 2లో

డిజిటల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన పెంచుకోవాలి

ఎంఇఒ-2 శ్రీనివాసులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఉపాధ్యాయులు డిజిటల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్కాపురం ఎంఇఒ-2 టి.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో డిజిటల్ ఎడ్యుకేషన్‌పై గత 12 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా కష్ణ చైతన్య మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి డిజిటల్ ఎడ్యుకేషన్‌పై శిక్షణకు తమ కళాశాలను ఎంపిక చేయడం సంతోషమన్నారు. శిక్షణ భాగంగా ఉపాధ్యాయులకు ఈ-కంటెంట్, బైజుస్ యాప్ ఎలా వాడాలి, స్మార్ట్ టీవీల వినియోగం, ఐఎఫ్‌పిఎస్‌లు ఎలా వాడాలి, విద్యార్థినీ, విద్యార్థులకు డిజిటల్ తరగతులు ఎలా బోధించాలో చెప్పాలి అనే అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. డిజిటల్ ఎడ్యుకేషన్‌తో విద్యార్థులు మరింత సామర్థ్యాన్ని పెంచుకోగలరన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా కష్ణారెడ్డి మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కో ఆర్డినేటర్లు డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ బాషా, ట్రైనర్లు కె.రాముడు, వెంకటేశ్వర్లు, నబీ, జిలాని, ఎ.అమతవల్లి, ఎన్.స్వరూప రాణి, బి.రాజు, పి.రవికుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఎఒ ప్రభాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అధికార అండతో అడ్డదిడ్డంగా ప్రకటనలు

(మొదటిపేజీ తరువాయి)

గుడిసెలను తొలగించే చర్యలకు పాల్పడినట్లు తెలిసింది. జగనన్న భూ సర్వేలో అన్ని రకాల భూముల వివరాలు అధికార పార్టీ నేతలకు తెలుస్తున్న క్రమంలో తమకు అనువైన భూములపై కన్నేసిన నేతలు భూదందాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

రోడ్డెక్కిన విగ్రహాల రాజకీయం

జిల్లా కేంద్రమైన బాపట్లలోని చీలు రోడ్డు కేంద్రంగా రాజకీయ పార్టీల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదాలు జరుగుతున్నాయి. పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో భాగంగా ముఖ్యమైన రహదార్లను విస్తరించారు. పట్టణంలోని ఇంజినీరింగ్ కళాశాల నుంచి మార్కెట్ యార్డు వరకూ రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణంలోని కూడళ్ల వద్ద అభివృద్ధి, నేతల పేర్లు పెట్టడం, విగ్రహాల ఏర్పాట్ల గురించి బాపట్ల మున్సిపల్ కమిషనర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించడం వివాదాస్పదంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 18, ట్రాన్స్‌పోర్టు, రహదారులు మరియు భవనాల శాఖ 2013, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రహదారులు,పేవ్‌మెంట్స్,సైడ్ వేప్స్ మరియు ఇతర బహిరంగ ప్రదేశాలలో ఎలాంటి విగ్రహాలను లేదా ఏవిధమైన కట్టడాలు నిర్మించరాదు. నేతల విగ్రహాలను రోడ్డు డివైడర్ల మధ్యలో పెట్టాలంటే ప్రభుత్వ నియమనిబంధనలు,అనుమతుల మేరకు అని చెబుతూఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా స్థాయి కమిటీ అనుమతులతో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. మున్సిపల్ అధికారులు అధికారపార్టీ నేత నిర్ణయాలకు అనుగుణంగా ఇందుకు భిన్నంగా ముందుగానే ప్రతిపాదనలు సిద్ధం చేసి వాటిని అమలు చేసే ముందు తెలియజేస్తున్నట్లు పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చెప్పారు. అందులో భాగంగానే పట్టణంలోని రహదారుల్లో విగ్రహాలను ఎవరివి ఎక్కడెక్కడ పెట్టనున్నారో ప్రకటించారు. అసలు నిబంధనల ప్రకారం అధికారికంగా రోడ్డు డివైడర్ల మధ్య పక్కన విగ్రహాలను పెట్టకూడదు. రాజకీయ పార్టీల ఒత్తిడిల మేరకు అధికారుల ప్రమేయం లేకుండా ప్రైవేట్ కార్యక్రమంలా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు అధికార పార్టీ నేతలు విగ్రహాలు పెడతామంటూ ప్రకటన చేయడం వివాదం అవుతోంది. కొత్త బస్టాండ్ వద్ద ఉన్న చీలు రోడ్డు ప్రాంతానికి కోన ప్రభాకరరావు కూడలిగా నామకరం చేసి ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తామని అధికార పార్టీ నేతలు ప్రకటించడంతో వివాదం చెలరేగింది. ఇదే సెంటర్‌లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహం పెట్టాలని టిడిపి నేతలు కోరుతున్నారు. చీలు రోడ్డులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని, తాము గతంలోనే ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టరుకు ప్రతిపాదించినట్లు మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి చెబుతున్నారు. పేద ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన చివుకుల శేషశాస్త్రి పేరును చీలురోడ్డు సెంటర్‌కు పెట్టాలని వామపక్ష పార్టీల నేతలు కోరుతున్నారు. బాపట్ల అభివృద్ధికి వందలాది కోట్ల రూపాయల ఆస్తులను దానం చేసిన పెరం గరుడ చలంనాయుడు సర్కిల్‌గా చీలురోడ్డుకు నామకరణ చేసి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జనసేన, కాంగ్రెస్ పార్టీ నేతలు కోరుతున్నారు. చీలు రోడ్డు కూడలి విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పటేల్ నగర్ ఫస్ట్ లైన్‌ను పేరం గరుడాచలం నాయుడు సర్కిల్‌గా అభివద్ధి చేస్తామని, చీలు రోడ్డుని కోన ప్రభాకర్ రావు సర్కిల్ గా అభివద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రకటించారు. చీలు రోడ్డును కూడలిగా అభివృద్ధి చేయడం అక్కడ ఎవరి విగ్రహం పెట్టాలనే విషయమై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకుల విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

వాహనాల తనిఖీ

శింగరాయకొండ : వాహనాలకు అన్ని రకాల అనుమతులు ఉండాలని, లేకుంటే సంబంధిత వాహన చోదలకు భారీ జరిమానాలు ఉంటాయని ఎస్ఐ టి.శ్రీరామ్ తెలిపారు. ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి జరిమానాల విధించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మహబూబ్ బాషా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్‌లో 'కంది' పోయింది

(మొదటిపేజీ తరువాయి)

గుత్తేదారు సరఫరా చేస్తుంటారు. ప్రభుత్వం నుంచి గుత్తేదారుకు బిల్లులు చెల్లించడంలో జాప్యం ఓ కారణమైతే, ఈ ఏడాది దిగుబడి తగ్గడంతో కూడా సరుకు గిరాకీ పెరిగి ధరలు అమాంతంగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. మరో మూడు నెలల పాటు ధర ఇలాగే ఉండొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రూ. 5.5 కోట్ల భారం..

జిల్లా వ్యాప్తంగా 6,55,525 రేషన్ కార్డులు ఉన్నాయి. 1,392 రేషన్ షాపులు ఉన్నాయి. వాటి పరిధిలో 385 ఎండియు వాహనాలు పని చేస్తున్నాయి. ప్రతినెలా రేషన్ కార్డుదారులకు 655 మెట్రిక్ టన్నుల కందిపప్పు పంపిణీ చేయాల్సి ఉంది. ప్రభుత్వం వీటిని సరఫరా చేతులు ఎత్తేయడంతో పేదలకు భారంగా మారింది. రేషన్ షాపుల ద్వారా కేజీ కందిపప్పు ప్యాకెట్ రూ. 67 విక్రయిస్తారు. బయట మార్కెట్‌లో రూ. 170 పలుకుతుంది. దీంతో జిల్లా వ్యాప్తంగా రూ. 5.5 కోట్లు భారం పేదలపై ప్రతినెలా పడుతుంది.

కందిపప్పు కొనాలంటే భయమేస్తోంది

కేశనపల్లి సుబ్బమ్మ,

నిత్యం కూలీ పనులకెళ్లి పూట గడుపుకుంటున్నాం. గత మూడు నెలలుగా ప్రభుత్వం రేషన్ కార్డులకు కందిపప్పు సరఫరా చేయడం లేదు. రేషన్ షాపుల్లో కిలో ప్యాకెట్ ధర రూ. 67 విక్రయిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో రూ. 170లు పలుకుతుంది. కంది పప్పు కొనాలంటేనే భయమేస్తోంది.

రేషన్ షాపుల ద్వారా కందిపప్పు పంపిణీ చేయాలి

పాలువాయి శకుంతల

నిత్యావసర సరుకుల ధరలు పెరిగి అల్లాడుతున్నాం. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా బయట మార్కెట్‌లో రూ. 170 పెట్టి కందిపప్పు కొనుగోలు చేయాలంటే భారంగా మారింది. మూడు నెలల నుంచి కందిపప్పు సరఫరా చేయడం లేదు.

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 96 OF 2022

Between :
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ...Disputent

Versus

K. Mohan Raju and Others ...Opponents

To

Opp-1) Kurapati Mohan Raju S/o. Nandha Raju aged about 51 years, D.No.40-6-5-23A, Near Kalika Ammavari Temple, Kammapalem, Ongole.

OPP-3) Tella Ramesh Babu S/o. Subba Rao, aged about 47 years, D.No. 1-2-25, Mamidi Palem, Ongole. Present working as Driver 0/0 District Medical Office, Ongole.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 25.07.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10 .30 నిమి.లకు మీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

// Order by //
Deputy Registrar of Chits, Ongole

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 98 OF 2022

Between :
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ...Disputent.

Versus

Kattempudi Venkatrao, And others ...opponent

To

1) Kattempudi Venkatrao S/o. Seshagiri Rao aged about 36 years, Hindu working as A R Police Constable, ID No 2758 Ongole, and residing at D.No.115, Palle, Pedaganjam, Chinnaganjam mandal, Prakasam Dt.

2) Shaik Raheem Basha S/o. Lal Saheb, aged about 35 years. Muslim working as AR Police Constable, ID No 3641 Ongole, and residing at D.No.1-69/D, Maddipadu mandal,Prakasam District.

3) Sariella Yohan S/0. Subbaiah, aged about 35 years, Hindu working as AR Police Constable, Ongole, and residing at D.No.4-120, Tangedumalli, Santhamanguluru mandal, Prakasam District.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 25.07.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10 .30 నిమి.లకు మీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

// Order by //
Deputy Registrar of Chits, Ongole

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 97 OF 2022

Between :
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ...Disputent.

Versus

Tumma Addanki Reddy and others ...Opponents

To

Opp-1) Tumma Addanki Reddy S/o, Venkateswarlu, aged about 51 years. Oce -Business R/o D.No. 1-74, Deva Nagapuri, Desayi Peta, Vetapalem, Prakasam Dt.

Opp-2) Shaik Mahaboob Subhani S/o. Khasim Saheb, aged about 54 years, Muslim working as Record Asst. Z.P.High School (Girls), Epurupalem, Chirala mandal, Prakasam Dt.and residing at D.No. 3-19-5, LTD Colony, Kotha peta, Vetapalem Mandal, Prakasam Dist.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 25.07.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10 .30 నిమి.లకు మీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

// Order by //
Deputy Registrar of Chits, Ongole

CHANGE OF SURNAME

I, TEMIDIDAPATHI BRAMARAMBA (Old Name) W/o **ANJANEYULU** Resident at D.No.5-107A,Yagnasalapeta, Karamchedu Village & Mandal, Bapatla District, A.P, India.,I changed my surname to**TEMIDIDAPATI BRAMARAMBA** (New Name) Henceforth, I will be known as **TEMIDIDAPATI BRAMARAMBA**

CHANGE OF SURNAME

I, TEMIDIDAPATHI ANJANEYULU (Old Name) S/o **RAGHAVAIAH**, Resident at D.No.5-107A,Yagnasalapeta, Karamchedu Village & Mandal, Bapatla District, A.P, India.,I changed my surname to**TEMIDIDAPATI ANJANEYULU (New Name)** Henceforth, I will be known as **TEMIDIDAPATI ANJANEYULU**

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 95 OF 2022

Between :
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ...Disputent

Versus

Ch. RamaRao ...Opponents

To

Opp-1) Ch Rama Rao, Venkateswarlu, aged about 42 years, Occ- Business, C/O Sri Lakshmi Photo Studiou, High School Road, S.N Padu mandal, Prakasam Dt. R/0 D.No 05- 20 Bus Stand Center, S.N Padu mandal, Prakasam Dt.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ 25.07.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10.30 నిమి.లకు మీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మానం చేయబడును అని తెలియజేయడమైనది

// Order by //
Deputy Registrar of Chits, Ongole

గ్రామపంచాయతీ కార్యాలయం, ఏడుగుండ్లపాడు

మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా

టెండర్ ప్రకటన

ఆర్. ఓ. సి. నెం 2/2023 తేదీ 14-7-2023

ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, ఏడుగుండ్లపాడు గ్రామపంచాయతీ నందు 2023-2024 సంవత్సరమునకు తేదీ 1-7-2023 నుండి 30-6-2024 వరకు కాంట్రాక్టు పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సిల్డ్ టెండర్లు కోరపడుచున్నవి ఏడుగుండ్లపాడు గ్రామపంచాయతీ కార్యదర్శిచే గానీ వారి అనుమతి పొందిన వారిచే గాని సిల్డ్ టెండర్లు తేదీ 17-7-2023 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏడుగుండ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండర్ దారుల సమక్షంలో తెరువబడును. టెండర్ షెడ్యూలు వివరాల ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండర్ షెడ్యూల్ కి జత పరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు. మిగతా వివరాలు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	సంఖ్య	ధరావత్తు
1)	మంచినీటి సరఫరా సేవలు ఏడుగుండ్లపాడు -1,	1-7-2023 నుండి 30-6-2024	పోస్టు -1	రూ.100/-
	వెంకటరాజుపాలెం-1	1-7-2023 నుండి 30-6-2024	పోస్టు -1	రూ.100/-
2)	పారిశుద్ధ్య పనుల నిర్వహణకు స్వీపర్	1-7-2023నుండి 30-6-2024	పోస్టు -1	రూ.100/-
3)	ఎలక్ట్రీషియన్	1-7-2023 నుండి 30-6-2024	పోస్టు-1	రూ.100/-

షరతులు :

1 కాంట్రాక్టు ఒక సంవత్సరం అనగా 1-7-2023 నుండి 30-6-2024 వరకు మాత్రమే అమలులో ఉండును.
2. గ్రామపంచాయతీ నిధులు సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3. పని సంతృప్తికరంగా లేని యెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామపంచాయతీ వారికి కలదు.

సం// పి గురువర్ధన,
పంచాయతీ కార్యదర్శి,
ఏడుగుండ్లపాడు గ్రామపంచాయతీ,
మద్దిపాడు మండలం

గంజాయి తాగితే ఇక జైలుకే..

- ఎస్‌పి ఆదేశాలతో..చీరాలలో కార్డన్ సెర్చ్..
- మత్తును అరికట్టే దిశగా ఎస్‌పి వకుల్ జిందాల్



రోశయ్య కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న సిఐ సోమశేఖర్

ప్రజాశక్తి-చీరాల

గంజాయిని సేవించే వారిని ఇప్పటి వరకు బాధితులుగా గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించేవారమని, ఇక నుంచి గంజాయిని సేవించే వారిని కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ హెచ్చరించారు. జులై 16 ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ పి మహేష్ సూచనలతో చీరాల డిఎస్‌పి ప్రసాదరావు పర్యవేక్షణలో చీరాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్ సారథ్యంలో చీరాల సెబ్ సిఐ, ఎస్ఐలు, చీరాల 2వ, 1వ పట్టణ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, కారంచేడు, చీరాల రూరల్ ఎస్ఐలు, 55 మంది పోలీస్ సిబ్బంది, చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోశయ్య కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గంజాయి, నాటుసారా ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడిచేసే లక్ష్యంతో జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోశయ్య కాలనీలో పోలీస్ అధికారులు, సిబ్బంది, చీరాల సెబ్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన కార్డన్ సెర్చ్‌లో పత్రాలు లేని అనుమానిత 8 ద్విచక్ర వాహనాలను, 4 ఆటోలను పోలీస్ అధికారులు సీజ్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపి అణచివేసేందుకు గంజాయి, నాటుసారా కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటు న్నారని అన్నారు. గంజాయి, ఇతర అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఎలాంటి సమాచారం ఉన్నా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు గానీ, డయల్ 100, ఎస్పీ బాపట్ల హెల్ప్‌లైన్ నెంబర్ 8333813228కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.

పవన్ కళ్యాణ్‌పై విమర్శలు తగవు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై విమర్శలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని జనసేన జిల్లా నాయకులు మట్టి భాస్కరరావు అన్నారు. ఇటీవల వాలంటీర్ వ్యవస్థ గురించి, దానిలోని లోపాల గురించి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు వాలంటీర్లు, వైసిపి నేతలు పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని దహనం చేయగా ఆ ప్రదేశంలో ఆదివారం జనసేన మండల నాయకులు, వీర మహిళలు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక ఐలాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని దగ్ధం చేసిన ప్రదేశాన్ని పాలతో అభిషేకించారు. జనసేన మండల అధ్యక్షుడు దూళ్ల సురేష్ మాట్లాడుతూ వాలంటీర్లపై పవన్ కళ్యాణ్‌కు ఎటువంటి ద్వేషమూ లేదని, దానిలోని బహిర్గతమైన పలు లోపల గురించి మాత్రమే ఆయన విమర్శిస్తున్నారని అన్నారు. చెరుకుపల్లిలోని పోలేరమ్మ గుడి వద్ద నుంచి ర్యాలీ నిర్వహించిన నాయకులు ఐలాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ప్రదర్శనకు అదే సంఖ్యలో మహిళలు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో మొఖమాటం పృథ్వీ, కాంతయ్య, కాజా నాగేశ్వరరావు, గాంధీ, కెవిఆర్, యాజలి హనుమంతరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

మనుషులంతా ఐక్యత, శాంతి కలిగి ఉండాలి



విజిట్ మజీద్‌లో పాల్గొన్న పెద్దలు

ప్రజాశక్తి-పంగులూరు

మానవులంతా ఒక్కటే అని, ముస్లింలు, హిందువులు కలిసిమెలిసి జీవించాలని, ఇస్లాం గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అహ్లేహదిస్ కమిటీ, నూర్‌బాషా సంఘ పెద్దలు అన్నారు. పంగులూరులో ఆదివారం 'మసీద్ సందర్శనకు ఆహ్వానం' (విజిట్ మసీద్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నూర్‌బాషా సంఘ మతపెద్దలు మాట్లాడుతూ మానవులంతా మతసామరస్య భావాలు పెంపొందించుకోవాలని కోరారు. ఇస్లాం పట్ల, ముస్లింల పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలియజేశారు. భారతదేశ శ్రేయస్సు కోసం మనందరం ఒకటిగా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అహ్లేహదిస్ కమిటీ సభ్యులు అమీర్, అహ్మద్, ఇస్మాయిల్, ఖాదర్, మసీద్ కమిటీ సభ్యులు కొరిశపాడు సలీం దాయి, నందవరపు పీరు సాహెబ్, షేక్ సైదా వలి, పోతుగంటి కాసిం సాహెబ్, ఆదం సాహెబ్, బాబులు, పారుమంచి అసాన్, ఉల్లగంటి వలి, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

స్త్రీశక్తిని మహాశక్తిగా తీర్చిదిద్దిన ఘనత టీడీపీదే

టిడిపి మేనిఫెస్టోతో ప్రజలకు మేలు ● పార్టీ అధికారంలోకి వస్తేనే యువతకు ఉపాధి: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్



గ్రామ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

స్త్రీశక్తిని మహాశక్తిగా తీర్చిదిద్దిన ఘనత టీడీపీదే అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మార్టూరు మండలం జొన్నతాళిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన బల్లికురవ మండలంలోని గుంటుపల్లి, నక్కబొక్కలపాడు గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గ్రామాల వారీగా సమీక్షించారు. సమాజంలో మహిళలను గౌరవప్రదమైన స్థానంలో నిలబెట్టి, వారిని ఒక మహాశక్తిగా మార్చిన ఘనత టీడీపీదేనని అన్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలను ఆదుకునేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టారని చెప్పారు. జగన్‌రెడ్డి ఎన్నికల్లో మహిళలకు మాయమాటలు చెప్పి అరచేతిలో స్వర్గం చూపించాడని, నవరత్నాల పేరుతో నవమోసాలకు తెరలేపాడని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం మహిళలను దగా చేసిందని అందుకే మహిళలకు న్యాయం చేసేందుకు చంద్రబాబు మహాశక్తిని రూపకల్పన చేశారని చెప్పారు. 18నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం అందుతుందని, అలాగే ఆడబిడ్డ నిధి (మహిళా నిధి) పేరుతో మహిళా సాధికారత కల్పించడంతోపాటు ఆర్థికంగా బలోపేతం చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని చెప్పారు. దుర్మార్గుల చేతికి పాలన అందితే.. ఆ రాజ్యం అంతా అశాంతిమయమని జగన్ పాలన రుజువు చేస్తోందని అన్నారు. జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనంతా అరాచకాలు, అకత్యాలే అని పేర్కొన్నారు. జగన్ స్వామ్యంలో ప్రజలకు కష్టాలే మిగిలాయని వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. జూలై 21 నుంచి ఆగస్టు 21వరకు ఇంటింటికీ ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండి దొంగ ఓట్ల నమోదు, టీడీపీ అనుకూల ఓట్ల తొలగింపు అంశాలను సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితా ప్రక్షాళనకు బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు నడుం బిగించాలన్నారు. ఓటరు జాబితాలో నుంచి బోగస్ ఓటర్ల ఏరివేత, మరణించిన వారి పేర్ల తొలగింపు, యువ ఓటర్లు నమోదు ప్రక్రియ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నేతలకు దిశానిర్దేశం చేశారు.

కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం: సిఐటియు

ప్రజాశక్తి-చీరాల

చాలీచాలని జీతాలతో రాష్ట్రంలో కార్మికులందరూ ఆకలి బాధలతో అలమటిస్తున్నారని, కొందరికి జీతాలు సక్రమంగా అందక ఆ కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని సిఐటియు రాష్ట కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, కె ధనలక్ష్మి అన్నారు. చీరాల మండలం వాడరేవు కె పాల్ గెస్ట్ హౌస్‌లో సిఐటియు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరుగుతున్న బాపట్ల జిల్లా వర్క్ షాప్ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది ఔట్సోర్సింగ్ కార్మికులు, స్కీం వర్కర్లు కనీస వేతనాలు అమలు కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు తమ రాష్ట్రంలో అమలు చేస్తానని హామీ ఇచ్చి నేటికీ నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఇచ్చిన హామీని అమలు చేయలేదని అన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని పోరాటాలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి సిహెచ్ మజుందార్ జిల్లా నాయకులు కె వసంతరావు, ఎన్ బాబూరావు, పి రేఖ ఎలిజిబెత్, తిరుమలరెడ్డి, శ్యామయేలు, హనుమంతరావు, కుమార్, వీరాంజనేయులు, శారద, ఝాన్సీ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నుజ్జునుజ్జయిన ఆటో

ఆటో కారు ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎదురెదురుగా వస్తున్న ఆటో కారు, ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన మండలంలోని 565 జాతీయ రహదారిపై సర్వాయి పాలెం మూలమలుపు వద్ద ఆదివారం జరిగింది. బోయలపల్లి గ్రామానికి చెందిన నక్కా బాలయ్య, నక్కా బాల గురవయ్య, దండెబోయిన వెంకట గురవయ్య, దండెబోయిన వెంకటేశ్వర్లు, దండూరి వెంకట సుబ్బయ్య అను వారు ఆటోలో బోయలపల్లి నుంచి హనుమాన్ జంక్షన్ (కుంట)కు బయలుదేరారు. మార్కాపురం నుంచి మాచర్లకు వెళ్లే కారు సరిగ్గా సర్వాయిపాలెం మలుపు దగ్గరకు వచ్చేసరికి ఆటోను ఢీకొంది. దీంతో ఆటో నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న నక్కా బాలయ్య, దండెబోయిన వెంకటేశ్వర్లు పరిస్థితి ప్రమాదకరంగా మారింది. వారికి యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించారు. వారితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న నక్కా బాల గురవయ్య, దండెబోయిన వెంకట గురవయ్య, దండూరి వెంకట సుబ్బయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి యర్రగొండపాలెంలోని ఏరియా వైద్యశాలలో చికిత్సలు అందిస్తున్నారు. యర్రగొండపాలెం ఎస్ఐ జి కోటయ్య సంఘటనా స్థలాన్ని సందర్శించారు. చికిత్సలు పొందుతున్న క్షతగాత్రులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైకును ఢీకొన్న మినీ బస్సు.. వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మార్కాపురం

బైకును వెనుక నుంచి మినీ ట్రావెల్ బస్సు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన స్థానిక మార్కెట్ యార్డు సమీపంలోని జాతీయ రహదారిపై బోడపాడు జంక్షన్ వద్ద ఆదివారం జరిగింది. ఈ ప్రమాదంలో గొట్టిపాటి చిన్న సుబ్బయ్య(50) మృతి చెందాడు. సిఐ భీమానాయక్, రూరల్ ఎస్ఐ వెంకటేశ్వ రానాయక్ ఘటనా పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని చిన్నారికట్ల గ్రామానికి చెందిన యడవల్లి పెద్దమస్తాన్ కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ వేడుకల్లో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోర బోయిన మురళీకృష్ణ, మాజీ ఎంపిపి ఉడుముల రామ నారాయణరెడ్డి, నాయకులు కామసాని వెంకటేశ్వరెడ్డి, సిద్ధవరం ఎంపిటిసి మీరావలి, మునగపాడు సర్పంచి పార్లపల్లి నబి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కేసులు నమోదు

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని సూరవరపుపల్లి గ్రామంలో శనివారం రాత్రి సుమారు 10.45 గంటల సమయంలో రెండు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. గ్రామానికి చెందిన గుంటుపల్లి ఏడుకొండలు అనే వ్యక్తి మద్యం సేవించి ఆయన బాబాయి ఆదినారాయణ, ఆయన భార్య అంకమ్మ, ఎదురుగా ఉన్న కనకం వీరాంజనేయులు దూషిస్తుండగా తమను ఎందుకు తిడుతున్నావని వీరాంజనేయులును అడుగగా గొడవ జరిగి కొట్టుకున్నారు. ఈ గొడవలో గుంటుపల్లి శ్రీనివాసరావు, గుంటుపల్లి పద్మజ, గుంటుపల్లి అంకమ్మ, కనకం శశి కళ్యాణ్‌లకు గాయాలు అవగా చిలకలూరిపేట వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నారు.



అవార్డు అందుకుంటున్న ప్రియ స్వప్న

ప్రియ స్వప్నకు బెస్ట్ సోషల్ సర్వీసెస్ అవార్డు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మదర్ థెరిస్సా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ప్రియ స్వప్న పమిడిపాములకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను అంతర్జాతీయ గుర్తింపుతో థియోలజికల్ యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ బెస్ట్ సోషల్ సర్వీసెస్ అవార్డు అందజేశారు. ఎంతోమంది నిరు పేదలకు, అనాథలకు, వివిధ వర్గాల పేద ప్రజలకు అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా రంగంలో ముందున్నారు. ఇప్పటికే మన ప్రాంతంలో కూడా కొల్లూరు, భట్టిప్రోలు తదితర మండలాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈమెకు అవార్డు రావటం పట్ల కుటుంబ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు అభినందనలు తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న కళాకారులు

కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణానికి చెందిన గాత్ర వాయిద్య కళాకారుడు షేక్ మౌలా సాహెబ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో బాధిత కుటుంబానికి గాత్ర వాయిద్య కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు పి శేషగిరిరావు, ఎస్‌కె పెదమస్తాన్, పి శేషగిరిరావు, టి సాయి, ఎస్ సైదా, రహీమ్, మట్టుపల్లి వీరాంజయ్య, రమేష్, శ్రీను, అనిల్, వాసు, పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

మధుర గాయకుడు రామకృష్ణ

ప్రజాశక్తి-బాపట్ల

మరుపురాని మధుర గానంతో సినీ సంగీత ప్రపంచాన్ని వోలలాడించిన సినీ నేపథ్య గాయకులు రామకృష్ణ స్థానం తెలుగు నేల నలుచెరుగులా సుస్థిరమని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అన్నారు. ఆదివారం సినీ నేపథ్య గాయకుడు రామకృష్ణ 8వ వర్థంతి సందర్భంగా సాహితి భారతీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ రామకృష్ణ పాడిన అనేక సినీ గీతాలు సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు. ప్రబోధాత్మక, ప్రణయ, విరహ, హాస్య గీతాలను గానం చేసి రామకృష్ణ సినీ సంగీత చరిత్రలో సుస్థిరంగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రిరావు, కోశాధికారి ఆదం షఫీ, కీర్తి వెంకయ్య, ఎం జాకబ్, ఎన్ కృష్ణ, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, రెంటాల మురళి, రాధాకృష్ణమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాపట్ల వ్యవసాయ కళాశాలకు

స్వాతంత్ర్యానికి పూర్వమే బీజం

78వ వ్యవస్థాపక దినోత్సవ సభలో డాక్టర్ ఉమ్మారెడ్డి

ప్రజాశక్తి-బాపట్ల

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలకు సరిపడా వ్యవసాయ ఉత్పత్తుల ఆవశ్యకత దృష్ట్యా బాపట్లలో వ్యవసాయ కళాశాలకు బీజం పడిందని రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం బాపట్ల వ్యవసాయ కళాశాల 78వ వ్యవస్థాపక దినోత్సవ సభకు ఉమ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాపట్లలో ఈ కళాశాల స్థాపనలో సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో సమృద్ధిగా గల జల వనరులు, నేల సామర్థ్యం ప్రధానంగా వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు దోహదపడ్డాయన్నారు. పలు సర్వేల అనంతరం అప్పటికే ఇక్కడ ఉన్న బోర్డు హైస్కూలును వ్యవసాయ కళాశాలగా మార్చినట్లు ఉమ్మారెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ విద్యార్థుల అవసరత కూడా ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయడానికి కారణమైందని తెలిపారు. వ్యవసాయ విద్యాబోధన, పరిశోధన, విస్తరణలోనూ ఈ కళాశాల దేశంలోనే అత్యున్నతమైన కళాశాలగా నెలకొందని అన్నారు. అంతేగాక భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటి విజయోత్సవం జరిగిన ఘనత బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రాంగణానికి ఉందని ఆయన కళాశాల ఘనతను కొనియాడారు. కళాశాల పూర్వ విద్యార్థిగా ఈ ప్రాంగణంతో తనకున్న అనుబంధాన్ని ఆయన వివరించారు. ఇదే కళాశాలలో 27 యేళ్ల పాటు అధ్యాపకుడిగా పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎందరో విద్యార్థులను ఈ కళాశాల మేధావులుగా తీర్చిదిద్దిందన్నారు. దేశంలో 78



మాట్లాడుతున్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

వ్యవసాయ వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏడో స్థానంలో నిలవడం ఇందుకు నిదర్శనమని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న పూర్వ విద్యార్థి సంఘ భవన నిర్మాణానికి డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు రూ.10 లక్షల పదివేల నూట ఒక్క రూపాయలను విరాళంగా ప్రకటించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నతమైన వ్యవసాయ కళాశాలగా బాపట్ల కీర్తి గడించిందన్నారు. ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో వ్యవసాయ కళాశాల్లో బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రధాన భూమిక నిర్వహిస్తోందన్నారు. 1945లో కేవలం ముగ్గురు విద్యార్థినులు మాత్రమే ఈ కళాశాలలో చేరారు. నేడు విద్యార్థుల కంటే విద్యార్థినులే అధిక శాతం వ్యవసాయ విద్యను అభ్యసించడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. 65 శాతానికి పైగా విద్యార్థినులు వ్యవసాయ విద్యనభ్యసిస్తు న్నారు. ఇది గణనీయమైన మార్పు అని అన్నారు. ఎన్ఆర్ఐ కోటా సీట్లలో 80 శాతం మంది విద్యార్థులు ఈ కళాశాలలోనే విద్యను అభ్యసించడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రగతికి ఇది నిదర్శనమన్నారు. దేశంలోనే అత్యున్నతమైన వరి వంగడాల్లో బిపిటి-5204 వరి వెరైటీ 1983లో డాక్టర్ ఎంవి రెడ్డి పరిశోధన ఫలితంగా బాపట్లలోనే ఆవిర్భవించిందన్నారు. విద్యార్థులను సాంకేతికంగా తీర్చిదిద్దేందుకు విదేశాల్లో సైతం శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఉత్తమ కళాశాలగా బాపట్ల వ్యవసాయ కళాశాలకు అవార్డు లభించిన అంశాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రధానాచార్యులను సన్మానించారు. వ్యవసాయ విద్యలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు డి మనోజ్ కుమార్‌ను స్వర్ణ పతకంతో సత్కరించారు. ఎం వీరేంద్ర, జ్యోతి ప్రశాంతిలకు వెండి పతకాలను బహూకరించారు. అనంతరం ప్లాటినం జూబ్లీ సావనీరును ఆవిష్కరించారు.

కళాశాల అధ్యాపకులు వి జ్యోతి స్వాగతం పలికిన సభలో ఏపిజిటిసిడి కన్వీనర్ టీవీ శ్రీధర్, ది ఆంధ్ర అగ్రికల్చరల్ జర్నల్ ఎడిటర్ డాక్టర్ లాల్ అహ్మద్, పూర్వ ఆచార్యులు ఉల్చి శంకరరావు, జి సుబ్బయ్య, డి విష్ణు శంకర్‌రావు, పివి కృష్ణయ్య, సిహెచ్ కోటేశ్వరరావు, ఐ కోటేశ్వరరావు, ప్లాటినం జూబ్లీ సావనీరు కమిటీ కన్వీనర్ డాక్టర్ కె నిర్మల్ రవికుమార్ ప్రసంగించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆహారం, వ్యాయామం ద్వారా ఆరోగ్యం

డాక్టర్ కె రఘుచంద్

ప్రజాశక్తి-పంగులూరు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ కె రఘుచంద్

ప్రస్తుత పరిస్థితుల్లో ఆహారం, ఆలోచనలో మార్పు చేసుకుని, వ్యాయామం చేయడం ద్వారా ప్రతి మనిషి ఆరోగ్యాన్ని పెంచు కోవచ్చని, ప్రజా రోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె రఘుచంద్ అన్నారు. ఈ మార్పులు చేసుకోకపోతే రోగాల బారిన పడి, అనేక బాధలు పడాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో, ఆదివారం పంగులూరులో ఆరోగ్య అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రఘుచంద్ మాట్లాడుతూ తెల్ల బియ్యాన్ని ఎక్కువగా వాడుకోవడం వలన షుగరు, బిపి, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు వస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం సమాజంలో బిపి, షుగర్‌తో పాటు, కాళ్ల నొప్పులు ఉన్నవారు కూడా అధికంగా ఉన్నారని, ఈ నొప్పులు ఉన్నవారు నువ్వులు, క్యాబేజీ, మునగాకు ఎక్కువగా ఉపయోగించుకోవాలని అన్నారు. కూల్‌డ్రింక్స్ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయన్నారు. భావితరాలు బాగుండాలంటే ముడి బియ్యం వాడకంతో పాటు, కొర్రలు, వరిగలు, ఊదెలు, రాగులు, మొదలైన వాటిని వాడాలని రఘు చంద్ చెప్పారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు రాయిని వినోద్‌బాబు అధ్యక్షత వహించగా, పలువురు షుగరు, బిపి, మోకాళ్ల నొప్పులు, పేషెంట్లు పాల్గొన్నారు.

పోతుల సునీత దిష్టిబొమ్మ దహనం

టిడిపిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసన

ప్రజాశక్తి-బాపట్ల



సునీత దిష్టిబొమ్మను దహనం చేస్తున్న తెలుగు మహిళలు

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేసిన వైసీపీ మహిళ అధ్యక్షురాలు పోతుల సునీత చర్యలను నిరసిస్తూ ఆదివారం బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం నాయకురాలు పల్లం సరోజిని ఆధ్వర్యంలో బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద సునీత దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సరోజిని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపి విభజిత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్రబాబును విమర్శించే స్థాయి, అర్హత పోతుల సునీతకు లేదన్నారు. ఎక్కడో తెలంగాణలో మారుమూల ప్రాంతంలో ఉన్న సునీతకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఓడిపోయినా ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగు మహిళ పదవి ఇచ్చి రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమేనన్నారు. సునీత అనుభవిస్తున్న పదవులు, హోదా బాబు పెట్టిన భిక్షే నన్నారు. విశ్వాసం లేకుండా గతం మరిచి ఆయనను విమర్శించడం సిగ్గుచేటన్నారు. జగన్ మెప్పు కోసం చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యుల జోలికి వచ్చినా, మరొకసారి ఆయన గురించి పిచ్చి వాగుడు వాగినా తగిన బుద్ధి చెబుతామని సరోజిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హైమవతి, కాగిత నాగభూషణమ్మ, గ్లోరియట్ సౌపాటి, రుక్మిణి, రాణి, ఝాన్సీ, సుజాత, నజ్మా, రజని, రమాదేవి, నవనీతం, పద్మ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

- వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల

వ్యవసాయం కౌలు రైతులపైనే అధిక శాతం ఆధారపడి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. ఆదివారం బాపట్ల మండలంలోని బేతపూడి, మూలపాలెం, ఉప్పరపాలెం, గ్రామాల్లో పర్యటించి కౌలు రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ కౌలు రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అన్నారు. కౌలు రైతులు వ్యవసాయం మానేస్తే ప్రజలకు తిండి గింజలు కరువు అవుతాయన్నారు. కౌలు రైతుల శ్రమను, కష్టనష్టాలను గుర్తించకుండా అధికారులు అనేక షరతులు విధిస్తూ కౌలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. జిల్లాలో షరతులు పెట్టకుండా జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు చొరవ చూపి ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక చోట్ల కౌలు రైతులను, రైతు భరోసా కేంద్రాలు, వీఆర్వోలు కౌలు రైతులుకు అవసరమైన సహాయం అందించకపోగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వ్యవసాయం చేసే కౌలు రైతులకు విపత్తు సమయంలో పంట నష్టానికి పరిహారం కౌలు రైతులకు అందడం లేదని అన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించట్లేదని గ్రామాల్లో కౌలు రైతులు వాపోయారని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టరు, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కే శరత్, కౌలు రైతు సంఘం నాయకులు అయ్యప్ప రెడ్డి, దినేష్ పాల్గొన్నారు.



కౌలు రైతులతో మాట్లాడుతున్న గంగయ్య

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంభం రూరల్

పేదల సంక్షేమమే ధ్యేయమంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు. కంభం -4 సచివాలయం పరిధిలోని కంభం టౌన్, అర్బన్ కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంబాబు గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. నాలుగేళ్ల పాలనలో అందించిన ప్రజా సంక్షేమ పథకాల బుక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **టంగుటూరు :** పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత అశోక్ బాబు కొండపి రోడ్డులోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఎదురుగా ఉన్న


మహిళలతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంబాబు

దివంగత రావూరి అయ్యవారయ్య విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి గత నాలుగేళ్లలో ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధి గురించి వివరించారు. పొగాకు కంపెనీలలో గ్రేడింగ్ చేస్తున్న మహిళా కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్ములపాలెం సర్పంచి రావూరి స్నేహ, జెసిఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఎంపిడిఒ రత్నజ్యోతి, తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా, వైసిపి నాయకులు బీనీడి ఉదయ్ కుమార్, సూదనగుంట నారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు సూదనగుంట శ్రీహరిరావు, రావూరి ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి అరుణ కుమారి, నాయకులు మన్నం వెంకయ్య, చక్కా రాజేశ్వర రావు, మొలకలపల్లి సీతారామయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **మార్కాపురం :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలకు మంచి చేయడం ఒక్కటే తెలుసునని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి


గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

చెప్పారు. స్థానిక 16వ సచివాలయం పరిధిలోని 27వ వార్డులో కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్ అధ్యక్షతన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి గడప గడపకూ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, సయ్యద్ ఆబిదా ఖాశిం, పఠాన్ అమీరుల్లాఖాన్, కౌన్సిలర్లు దొడ్డా భాగ్యలక్ష్మి, డి.హర్షిత బాబి, వైసిపి పట్టణ కార్యదర్శి బొగ్గరపు శేషగిరిరావు, వైసిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు తడికమళ్ల బాలసుబ్బారావు, నాయకులు కుందురు కష్ణమోహన్‌రెడ్డి, డాక్టర్ మక్బుల్‌బాషా, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, మారంరెడ్డి రామకృష్ణారెడ్డి, రహంతుల్లా, ఎం.ఉత్తమ్‌కుమార్ పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ

నూతన కార్యవర్గం ప్రమాణం

ప్రజాశక్తి-చీమకుర్తి

రోటరీక్లబ్ సేవల అభినందనీయమని రోటరీక్లబ్ ఫాస్ట్ గవర్నర్ రత్నప్రభాకర్ పేర్కొన్నారు. స్థానిక చెరుకూరి వెంకటేశ్వర్లు ఇండోర్‌స్టేడియంలో రోటరీక్లబ్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీమకుర్తి రోటరీక్లబ్ శాశ్వత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచి పనిచేయడం ముదావహమన్నారు.అనంతరం దేవీప్రసాద్, ఉదయ్‌భాస్కర్ మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష,కార్యదర్శులుగా గుండా చిన్న వెంకటేశ్వర్లు, వీరారెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వర రావు చౌదరి, తిరుపతిరెడ్డి, ముప్పూరి చలమయ్య, పిఎస్.మూర్తి, గొల్లపూడి వెంకటరావు, శిద్దా సురేష్, మన్నం నాగరాజు, రామకృష్ణారెడ్డి, డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్లు, యడ్లపలి సురేష్, రామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పొదిలి : స్కూల్ అసిస్టెంట్లను ఎంఇఒ-1గా ఉద్యోగోన్నతిపై నియమించాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై చర్చించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాఅధ్యక్షుడిగా బాదం వెంకటేశ్వర రెడ్డి, అధ్యక్షుడిగా సిహెచ్. రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా డి.చంద్రశేఖర్, కోశాధికారిగా బాదరయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా సంజీవి, మహిళా కార్యదర్శిగా ఎస్‌డి.మస్తాన్‌బి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు పి.మాల్యాద్రి రెడ్డి, పొదిలి ఎంఇఒ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విజేతలను అభినందిస్తున్న ట్రాఫిక్ డిఎస్‌పి శ్రీనివాసరావు

విజేతలకు అభినందనలు

చీమకుర్తి: లార్డ్ కృష్ణ బాడ్మింటన్ అకాడమీ మరియు జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి బాట్మింటన్ సెలక్షన్ టోర్నమెంట్ అండర్-11 విభాగంలో శిద్దా ఆరాధ్య ,శిద్దావ్రిష్ రన్నర్ ఆప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్‌పి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కల్పించి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు స్టేడియం నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు.శిద్దా ఆరాధ్య, శిద్దా వ్రిష్‌లకు మెమోంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమలంలో లార్డ్ కృష్ణ బాడ్మింటన్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షుడు అద్దంకి మురళీకృష్ణ, జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. లక్ష్మణరెడ్డి,కార్యదర్శి విజయకృష్ణ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

రైతు సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు చేయాలని, కాలువలలో జమ్ము, చిల్ల చెట్లతో కూడిన పూడిక తీయాలని కోరుతూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం నిర్వహిస్తున్న ధర్నాకు ప్రాజెక్టు పరిధిలోని రైతాంగం తరలి రావాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. స్థానిక సుందరయ్య భవన్‌లో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, జిల్లా ఉపాధ్యక్షుడు జయంతి బాబు, మద్దిపాడు మండల కన్వీనర్ కనపర్తి సుబ్బారావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.మాబు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్‌లో గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోయినట్లు తెలిపారు. గేట్లకు మరమ్మతులు చేపట్టాలని అనేక సార్లు రైతులు ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవటం సహించరానిదన్నారు. ఈ సంవత్సరం వర్షాలు తక్కువని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో ప్రాజెక్ట్‌ను నిలుపుకోవటం ఎంతో అవసరమన్నారు. గేట్లు బాగు చేయకపోవటంతో ప్రాజెక్ట్‌లోని నీరు వృథాగా పోతూనే ఉందన్నారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువలు జమ్ము, చిల్ల


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

చెట్లతో పూడిపోయినట్లు తెలిపారు. దీంతో నీరు చివరి భూములకు వెళ్ళటం లేదన్నారు. 200 క్యూసెకపాసిటీ ఉన్న కాలువలో 100 క్యూసెక్కుల నీరు కూడా పారటం లేదన్నారు. కాలువలకు పూర్తి స్థాయిలో నీరు వదిలితే కాలువలు తెగిపోతాయన్నారు. ప్రాజెక్టుకు 100 కోట్లు కేటాయించి గేట్ల పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలన్నారు. కాలువలలో పూడిక తీయటం, చివరి భూములకు నీరందించటం లాంటి సమస్యలు పరిష్కరించమని కోరుతూ నిర్వహిస్తున్న ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసరావు, కొల్లూరి వెంకటేశ్వర్లు, కిలారి పెద్దబ్బాయి, క్రిష్టపాటి చిన్నపురెడ్డి, కరిచేటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. .

ఉద్యమంలో మాదిగ ఉద్యోగులు కీలకం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రానున్న రోజులలో ఎంఆర్‌పిఎస్ ఉద్యమంలో మాదిగ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవనంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆత్మీయ కలయిక ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షుడు కత్తి ఐజక్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మందకష్ణ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ సాధించుకోవడం కోసం హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ కోసం ప్రతి ఒక్క ఉద్యోగి జిల్లాలో క్రియాశీలక కార్యకర్తగా ప్రచారం చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో కిరణ్ ప్రభాకర్, ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు బొంత ఏసుదాసు, ఎంఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడ బిక్షాలు, రాష్ట్ర కార్యదర్శి సర్వేపల్లి రవిరాజు, ప్రొఫెసర్ కెవిఎన్.రాజు, టి.జాల రావు, అమతపూడి శేఖర్, తాళ్లూరి శేషు, కత్తి కళ్యాణ్, జె.రోజారావు, జె.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.


నిత్యావసరాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు ఐదో డివిజన్‌లో టిడిపి మినీ మేనిఫెస్టో ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర బీసీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో ఐదుగురికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. అనంతరం డివిజన్‌లో టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నగర బీసీసెల్ అధ్యక్షుడు నిడమానూరు రమేష్, టౌన్ ఉపాధ్యక్షుడు దొడ్డ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెల్లటూరు వేణు, మానేపల్లి గోవిందాచారి, మాదాసు రాము, కార్యదర్శులు పెద్దసింగు వెంకట్రావు, పిల్లి మధు, పోలయ్య, గుడిపాడు వెంకటేశ్వర్లు, శ్రీరాములు, రాష్ట్ర సెక్రటరీ పొదిలి శీను, ఐదో డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ ఆవుల శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకులు ఎద్దు శశికాంత్ భూషణ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి బండారు మదన్, టౌన్ అధ్యక్షుడు కొటారి నాగేశ్వరావు, మర్రిపూడి శ్రీనివాస్‌రావు, మంచాల వెంకటేశ్వర్లు, మంచాల శీను, కోనంకి శ్రీను, చైతన్య కష్ణ, పద్మ, స్వాతి పాల్గొన్నారు.

ఆనంద యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పొదిలి

ఎల్‌ఐసి ఏజెంట్లు సంస్థ ప్రవేశపెట్టిన ఆనంద యాప్‌ను సద్వినియోగం చేసుకుని పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలని పొదిలి శాటిలైట్ బ్రాంచి మేనేజర్ వెంకటస్వామి తెలిపారు. అభివద్ధి అధికారి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన యూనిట్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ప్రజల కోసం ప్రవేశపెట్టిన పాలసీలలో ముఖ్యమైన వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా ఏజెంట్లు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

యాదవుల ఆత్మీయ అభినందన సభ

ప్రజాశక్తి - గిద్దలూరు

పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో యాదవుల ఆత్మీయ అభినందన సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగోన్నతి, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన యాదవ సోదరులను సన్మించారు. ఇటీవల క్లాస్ టు జడ్జిగా నియమితులైన కటారు బాలరాజు , కొమరోలు-2 ఎంఇఒగా నియమితులైన బొర్రా వెంకటరత్నం, గిద్దలూరు-2 ఎంఇఒగా నియమితులైన జింక వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షుడు ఒ. వెంకటయ్య, ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు ఆవులరాజు యాదవ్, ట్రెజరర్ కొత్తకోట పోలయ్య యాదవ్, యాదవ సేవా సమితి అధ్యక్షుడు గొంగటి శ్రీధర్ యాదవ్, గిద్దలూరు మండలం యాదవ జెఎసి అధ్యక్షుడు విజయరాజు యాదవ్, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా శివ గోపి యాదవ్, బట్టపోతుల ఓబులేసు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండల పరిధిలోని మోటు మాల గ్రామంలో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ వారి ఆధ్వర్యంలో ప్రకతి వ్యవసాయ పద్ధతిలో వేరుశనగ పంటకు పుల్లటి మజ్జిగ పిచికారీ చేశారు. పుల్లటి మజ్జిగ పంటలలో తెగులు నివారణకు బాగా పనిచేస్తుందని రైతు నాగరాజు తెలిపారు. పూత దశలో మజ్జిగ పిచికారి చేస్తే పూత బాగా వస్తుందన్నారు. తెగుళ్ల నివారణకు దివ్య ఔషధంగా పనిచేస్తుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం సాగు చేసి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నరసింహులు, రామారావు,శ్రీనివాసులు, పట్టపు సురేష్ తదితరులు పాల్గొన్నారు

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని సంజీవరావుపేట ఎస్సి కాలనీకి చెందిన 15 మంది జడ్పిటిసి బుడత మధుసూధన్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైసిపిలో చేరారు. ఎమ్మెల్యే రాంబాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మాజీ జడ్పిటిసి కుప్పా రంగస్వామి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గత రెండు నెలల క్రితం భారీ గాలులు, వర్షం కారణంగా మండల పరిధిలోని జమ్మిదోర్నాల గ్రామంలోని పొలాల్లో స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు కూలిపోయాయి. కూలిపోయిన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ ఎఇ నాగేంద్రరెడ్డి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విష్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని వెల్లటూరు గ్రామ సమీపంలోని పాలేరు నుంచి కొందరు ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ రూ.4వేల నుంచి రూ.5వేల వరకూ విక్రయించి తమ జేబులు నింపుకుంటున్నారు. ఎస్ఐ డి.రాజారావు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీసు స్టేషన్‌కు తరలించారు.

'బయో' ముసుగులో..

నకిలీ ఉత్పత్తుల విక్రయాలు

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పశ్చిమ ప్రాంతంలో బయో పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ ముసుగులో నకిలీ కంపెనీల ఉత్పత్తులు యథేశ్చగా విక్రయిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా బయో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వ్యాపారం జోరుగా సాగుతోంది. దీన్ని ఆసరాగా చేసుకొని పలువురు నకిలీ ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకు వస్తున్నారు. అసలు కంపెనీలకు ధీటుగా నకిలీ ఉత్పత్తులతో రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. ప్రస్తుతం 100 కంపెనీలకు చెందిన 500 బయో ఉత్పత్తులు మార్కెట్‌లో ఉన్నాయి. కొన్ని కంపెనీలకు అనుమతి లేకుండానే ఉత్పత్తు లను మార్కెట్‌లో విడుదల చేస్తున్నారు. రాష్ట్రంలో బయో ఉత్పత్తుల విక్రయాలు రూ.500 కోట్ల మేర వ్యాపారం జరుగుతోంది. పశ్చిమ ప్రాంతంలో ప్రతి యేటా రూ.100 కోట్ల మేరకు బయో నకిలీ ఉత్పత్తుల వ్యాపారం జరుగుతున్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలో వాణిజ్య పంటలు ఎక్కువగా పండించడం వల్ల ఎరువులు, పురుగు మందుల వినియోగం కూడా ఎక్కువగా ఉంటోంది. దీంతో గుంటూరు పరిసర ప్రాంతాలతో పాటు హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉత్పత్తి అవుతున్న నకిలీ ఉత్పత్తులు ఎక్కువగా పశ్చిమ



ప్రాంతానికి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. నకిలీ బయో పెస్టిసైడ్స్ వినియోగం వల్ల పంటలు దెబ్బతింటున్నాయి. బయో ఉత్పత్తుల్లో ఎక్కువగా జిబ్రా లిక్ యాసిడ్ కలపడం వల్ల కాపు ఏపుగా పెరిగినా దిగుబడి రాని పరిస్థితి ఏర్పడుతోంది. పంట నాణ్యత కూడా తగ్గుతుంది. క్రిమి సంహారక మందులు, ఎరువుల నియంత్రణ చట్టాల పరిధిలోకి బయో ఉత్పత్తులు రావని కొన్ని కంపెనీల వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి తమ ఉత్పత్తుల విక్రయాన్ని నిరాటకంగా కొనసాగిస్తున్నారు. బయో ఉత్పత్తుల వినియోగం వల్ల భూసారం తగ్గి చౌడు భూములుగా మారతాయి. పర్యావరణానికి హాని కలుగుతుంది. పురుగు మందుల అవశేషాలు గాలిలో కలిసి వాయుకాలుష్యం ఏర్పడుతుంది. అందువల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుంది. ఓ కంపెనీపై ప్రభుత్వం చర్యలు తీసుకోగా పేరు మార్చి పరిసరాల్లోనే మరో కంపెనీని ప్రారంభిం చడం బయో ఉత్పత్తుల తయారీదారులకు పరిపాటిగా మారింది. విజిలెన్సు, వ్యవసాయ శాఖ, పోలీసు అధికారులు అడపాదడపా దాడులు చేస్తున్నా పూర్తిస్థాయిలో నిరోధించలేక పోతున్నారు. గ్రామాల్లో ఎరువులు, పురుగుమందుల దుకాణాల వారు రైతుల ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకుని డిఎపి, యూరియా కొనుగోలు సమయంలో బయోలు కూడా కొనుగోలు చేయాలని షరతు పెడుతున్నారు. బయో కంపెనీలు ఇచ్చే బంపర్ ఆఫర్లతో వ్యాపారులు రైతులకు వీటిని ఇట్టే అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. అప్పులు చేసి ఎరువులు, పురుగు మందులు తీసుకునే వారికి వీటిని పూర్తిస్థాయిలో అంటగడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. వీటి నియంత్రణకు చట్టం చేయాలని గతంలో హైకోర్టు సూచించినా ప్రభుత్వం ఇంత వరకు తగిన చర్యలు తీసుకోలేదు. దీంతో యథేచ్ఛగా పశ్చిమ ప్రాంతంలో బయో నకిలీ మందుల వ్యాపారం ముడు పువ్వులు.ఆరు కాయలు చందంగా సాగుతుంది.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి : మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని సర్వాయిపాలెంలో మూల మలుపు వద్ద 565 జాతీయ రహదారిపై ఆదివారం ఆటో, కారు ఢీ కొన్న ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఘటనా స్థలం వద్ద ఆగారు. క్షతగాత్రులను, ప్రమాదం జరిగిన తీరును చూసి చలించిపోయారు. వెంటనే క్షతగాత్రులను యర్రగొండపాలెం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు పంపించే ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచే ఫోన్‌లో ప్రభుత్వ వైద్యులతో మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అవసరమైన వారికి



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి సురేష్

మెరుగైన చికిత్సలు నిమిత్తం గుంటూరు పంపించాలని చెప్పారు. గుంటూరు వైద్యులతో కూడా ఫోన్‌లో మాట్లాడారు. ఎస్ఐ కోటయ్యతో మాట్లాడి క్షతగాత్రులకు అండగా ఉండి మెరుగైన చికిత్సలు అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

అక్రమంగా మట్టి తరలింపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు నుంచి మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. ఇటుకల బట్టీల యజమానులు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వారి ఇష్టానుసారంగా జెసిబిలతో తవ్వి ట్రాక్టర్ల ద్వారా పట్టపగలే మట్టిని తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువు మట్టి ఇటుకల తయారీకి ఉపయోగకరంగా ఉండడంతో బట్టీల యజమానులు ఎవరికి అవసరమైతే వాళ్లు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. దీంతో చెరువులో నీరు నిల్వ ఉండే పరిస్థితి లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ మట్టి తవ్వకం దారులపై చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని కోరుతున్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ప్రజాశక్తి- మద్దిపాడు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సంతనూతలపాడు నియోజకవర్గంలో నాలుగు రోజులు నిర్వహించనున్నట్లు టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిఎన్.విజయ్ కుమార్ తెలిపారు. ఈ పాదయాత్రలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంతి బాబు ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర నియోజకవర్గంలో ప్రవేశించేటప్పుడు ఘనంగా స్వాగతం పలికేందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మన్నం ప్రసాద్, టిడిపి సంతనూతలపాడు మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాగులుప్పలపాడు మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్, చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు గొల్లపూడి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, నాయకులు మండవ రంగారావు, ముత్తనపల్లి రామలింగయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జులు దేవాబత్తిన ప్రసాద్, పాటిబండ్ల అజయ్ కుమార్, ముళ్లూరి మురళీ, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, యిఎంపిటిసి అద్దేపల్లి భవాని, అన్నమనేని సుబ్బారావు, అబ్బూరి శేషగిరి, మండవ గోపిచంద్, బీసీ సెల్ అధ్యక్షుడు సుద్దపల్లి అనిల్ కుమార్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కనిగిరి నియోజకవర్గంలో ఈనెల 18 నుంచి 20 జరగనున్నట్లు ఎస్‌సిసెల్ అధ్యక్షుడు గోన వెంకటయ్య తెలిపారు. ఈ పాదయాత్రలో టిడిపి ఎస్‌సిలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనిగిరిలో 20న నిర్వహిస్తున్న బహిరంగ సభలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోన దేవా, అంకయ్య, మనోహర్, బండి శ్రీనివాసులు, కొండయ్య పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిరావాలి : సోమిశెట్టి

ఈ నెల 18న కనిగిరిలో నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు మండల పరిధిలోని ఆర్యవైశ్యులు భారీగా తరలి రావాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సోమిశెట్టి సుబ్బారావు కోరారు. పాదయాత్ర ఈనెల 18 నుంచి 20 వరకూ కనిగిరి నియోజక వర్గంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 20న నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బైసాని మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేయని ఏటీఎంలు

- పట్టించుకోని అధికారులు
- డబ్బులు రాక.. ఎవరికి చెప్పాలో తెలియక
- అయోమయంలో బ్యాంకు ఖాతాదారులు



వలపర్లలో పనిచేయని ఏటీఎం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

వస్త్ర వ్యాపారం కారణంగా చిన ముంబయిగా పేరుగాంచిన వలపర్లలో స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ఏటీఎం ద్వారా స్థానికులతో బాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఖాతాదారులు నిత్యం లక్షల్లో లావాదేవీలు జరుపుతుంటారు. అటువంటి ఏటీఎం కేంద్రం గత కొద్ది రోజులుగా పనిచేయక.. బ్యాంకు సిబ్బంది దృష్టికి తీసుకెళితే పట్టించుకోక.. ఎవరికి చెప్పుకోవాలో తెలియక వలపర్ల గ్రామస్తులు పలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. బాపట్ల జిల్లా మార్టూరు మండల పరిధిలోని వలపర్ల గ్రామంలో స్కేల్ 4 బ్యాంకుగా గుర్తింపు పొందిన స్టేట్ బ్యాంకు ఆవరణలో ఉన్న ఎటిఎంలో కొద్ది రోజులుగా ఖాతాదారులు ఎదుర్కొంటున్న వింత పరిస్థితి ఇది.. ప్రతి ఒక్కరూ ఏటీఎంలోకి రావడం, మిషన్‌లో కార్డు పెట్టినా డబ్బులు రాకపోవడంతో నిరాశగా వెనుదిరిగిపోవడం నిత్యకృత్యమైంది. గత కొద్దిరోజులుగా ఖాతాదారులు ఈ సమస్యపై బ్యాంకు సిబ్బందిని ప్రశ్నించినా వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఏటీఎం కేంద్రంలో మిషన్లు పనిచేయని విషయాన్ని ఎవరి దృష్టికి తీసుకెళ్లాలో తెలియక బ్యాంకు ఖాతాదారులు అయోమయానికి గురవుతున్నారు. బ్యాంకుకు చెందిన ఉన్నతాధికారులు ఈ సమస్యపై స్పందించి ఏటీఎం మిషన్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వలపర్ల స్టేట్ బ్యాంక్ ఆవరణలో ఉన్న ఏటీఎం మిషన్లు పని చేయని విషయాన్ని ప్రజాశక్తి బ్యాంకు చీఫ్ మేనేజర్ డి నరేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు.

ఏటీఎం మిషన్లు మార్చాలి

షేక్ జాఫర్ అలీ, వైసిపి నాయకులు వలపర్ల



వ్యాపార రంగానికి ప్రసిద్ధి గాంచిన వలపర్ల గ్రామంలో నిత్యం అనేకమంది నగదు లావాదేవీలు జరుపుతుంటారు. గ్రామ నడిబొడ్డున ఉన్న ఎస్‌బిఐ ఏటీఎం కేంద్రంలో మిషన్లు పనిచేయకపోవడంతో ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారు. బ్యాంకు సిబ్బంది కనీస సమాచారం ఇవ్వడంలేదు. బ్యాంకు ఉన్నతాధికారులు స్పందించి ఏటీఎం కేంద్రంలోని మిషన్లు మార్చి వాటి స్థానంలో కొత్తవి బిగించేలా చర్యలు తీసుకోవాలి.

సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

డి నరేష్, చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ, వలపర్ల



వలపర్ల స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆవరణలో ఉన్న ఏటీఎం కేంద్రంలోని మిషన్లు సాంకేతిక లోపం వల్ల కొద్దిరోజులుగా పనిచేయడం లేదు. ఈ సమస్యను ఉమ్మడి ప్రకాశం జిల్లాలో స్టేట్ బ్యాంకు ఏటీఎం కేంద్రాలకు సర్వీస్ అందించే ఏజెన్సీకి సమాచారం అందించాం. త్వరలో పాత మిషన్లు తొలగించి వాటి స్థానంలో కొత్త ఏటీఎం మిషన్లు ఏజెన్సీ ద్వారా బిగించేలా చర్యలు తీసుకుంటాను.

పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలి: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రౌడీ షీటర్లు, పాత నేరస్తులు చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే జిల్లా బహిష్కరణ శిక్ష విధించడానికి కూడా వెనుకాడబోమని ఎస్‌పి వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఆదివారం ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న రౌడీ షీటర్లు, పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గతంలో క్షణికావేశంలో లేదా స్వలాభం కోసమో నేరాలకు పాల్పడినవారు, చేసిన తప్పులను తెలుసుకొని తిరిగి అటువంటి నేరాలు పునరావృతం కాకుం డా సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్పీ సూచించారు. పోలీస్ అధికారుల సూచనలు పెడచెవిన పెట్టి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే వారిపై పీడీ చట్టం అమలుపరిచి జిల్లా బహిష్కరణ విధిస్తామని హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుండే పాతనేరస్తులు, రౌడీ షీటర్స్‌పై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వారు సమాజంలో గౌరవంగా జీవించే విధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులను ఎస్‌పి ఆదేశించారు.



రౌడీ షీటర్స్, పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

20న మండల సమావేశం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 20వ తేదీన జరుగుతుందని ఎంపిడిఓ ఆర్‌ఎం రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి బండారు అనూష అధ్యక్షతన గురువారం ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తదితరులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని రాజ్యలక్ష్మి కోరారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-అద్దంకి: స్థానిక శాఖ గ్రంథాలయానికి ఆదివారం పట్టణానికి చెందిన మంతెన రామగోపాలకృష్ణమూర్తి రాజు వివిధ రకాలైన పుస్తకాలను ఉచితంగా అందజేశారు. దేవి, మధుబాబు, సూర్యదేవర రామ్మోహన్‌రావు, యద్దనపూడి సులోచనారాణి, మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన నవలను, కొన్ని పుస్తకాలను గ్రంథాలయానికి ఉచితంగా అందించారు. ఈ పుస్తకాలను గ్రంథాలయానికి వచ్చే పాఠకులు వినియోగించుకోవాలని గ్రంథ పాలకుడు సుగుణరావు కోరారు. కార్యక్రమంలో దాతలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-రేపల్లె: మండల పరిధిలోని అరవపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ లోయా బాబు నాంచారయ్య శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో 4 రోడ్లు నిర్మించనున్నట్టు తెలిపారు. ఇటీవల జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఈ సమస్యను గుర్తించారన్నారు. ఇట్టి నిధులు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు చరవతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. త్వరలోనే గ్రామంలోని మిగతా రోడ్లకు కూడా నిధులు మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సహకారం మహోన్నతమైనదని అన్నారు.



తహశీల్దారు ప్రభాకర్‌రావును సన్మానిస్తున్న రాష్ట్ర ఐక్యవేదిక సభ్యులు

తహశీల్దారు ప్రభాకర్‌రావుకు సన్మానం

ప్రజాశక్తి-చీరాల

రెవెన్యూ సేవలను ప్రజలకు సకాలంలో అందిస్తూ అందరికీ సుపరిచతులుగా మంచి పేరు తెచ్చుకున్న తహశీల్దారు జీవిగుంట ప్రభాకర్‌రావు చీరాల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టి సంవత్సర కాలం అవుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదివారం చీరాలలోని ఆయన ఛాంబర్‌లో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్‌బాబు మాట్లాడుతూ తహశీల్దారు ప్రభాకరరావు ఎక్కడ పనిచేసినా అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ, అందరివాడిగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అలానే చీరాలలో కూడా ఈ సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, అధికారుల మన్ననలు పొంది వారి అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఇలాంటి అధికారి చీరాల మండల ప్రజలకు దొరకటం అదృష్టంగా భావిస్తున్నారని, ఆయన ఇంకా ఎక్కువ కాలం చీరాల ప్రజలకు సేవలు అందించాలని, మంచి పేరుతో కొనసాగుతూ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐక్యవేదిక సభ్యులు జగన్నాథం యోహాన్, కొమ్మాలపాటి బుజ్జిబాబు, బండారు చంటిబాబు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

18న ధర్నా జయప్రదం చేయాలి

ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి

ప్రజాశక్తి-చీరాల

ఆశ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి డిఎంహెచ్ఓ ఆఫీసుల వద్ద ఈ నెల 18న జరగబోయే ధర్నాలను జయప్రదం చేయాలని ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు. ధర్నా పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కాలంలో రోజు వారి ఆశా వర్కర్స్‌కి పెరుగుతున్న పనిఒత్తిడి తగ్గించాలని, నాణ్యమైన ఫోన్స్ 4జితో ఇవ్వాలని, ఆన్లైన్లో వర్క్ మినహాయించాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎం వేంకటేశ్వరమ్మ మాట్లాడారు. ఆశా వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా నాయకులు వరలక్ష్మీ, శారద, లక్ష్మి, సీఐటీయూ నాయకులు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, చీరాల కమిటీ నాయకులు ఎం వసంతరావు, ఎన్ బాబురావు, ఆర్‌విఎస్ రామిరెడ్డి, రేఖా ఎలిజబెత్, వై సింగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా భోజన ఏర్పాట్లు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వైసిపి మండల మాజీ కన్వీనర్ పడమట శ్రీనివాసరావు మనుమడు పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని స్థానిక బిసి వసతి గృహంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భోజన వసతి కల్పించారు. కరోనా అనంతరం వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య తగ్గి ఇప్పుడిప్పుడే వారి సంఖ్య పెరుగుతుండగా తమ వంతు సహకారంగా విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు అవసరమైన నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్, చిన్నారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

నేడు విద్యార్థులకు అభినందన సభ

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో, 2023 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణులై, ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ఆరుగురు విద్యార్థులు షేక్ హసీనా బేగం, వయకంటి నసీరున్, ఎర్రిబోయిన పూజిత, జొన్నలగడ్డ నవ్యశ్రీ, నూర్‌బాషా మెహరున్నీసా, షేక్ గంగులపాలెం సమీరాలకు సోమవారం పాఠశాల ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంచు అర్జున తెలిపారు. అలాగే ఈ విద్యార్థులను చదువులో ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు అభినందనలు, సన్మాన కార్యక్రమాలు ఉంటాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

'గడప గడపకూ'లో మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-కొల్లూరు

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొల్లూరు మండలం అనంతవరం గ్రామంలో ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పాల్గొన్నారు. ఇల్లిల్లూ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం కొల్లూరు మండల నాయకులు బొనిగల సుబ్బారావు గ్రామంలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.బీసీ కాలనీలో అధ్వానంగా ఉన్న డ్రైనేజీ, ఇళ్ల నిర్మాణ సమస్యలు, ఎస్సీ కాలనీలో సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, సిసి రోడ్లు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తూతూ మంత్రంగా తన కార్యక్రమాన్ని కొనసాగించి ముందుకు సాగుతూ వెళ్లిపోయారని సుబ్బారావు తెలిపారు.



పర్చూరులో విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందిస్తున్న దృశ్యం

విద్యార్థులకు రాత సామగ్రి అందజేత

ప్రజాశక్తి-పర్చూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో పర్చూరులో గల ఏఎన్‌అండ్‌వివిఎస్ బాలికల పాఠశాలలో రాత పుస్తకాలు, పెన్నులు, పరీక్ష సామగ్రి దండా దేవాన్ష్ (తిమిడితపాడు) జన్మదినం సందర్భంగా, ఆర్థిక సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా గర్ల్స్ హైస్కూల్‌కు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. కనకయ్య మాస్టారి ఆశయాలకు అనుగుణంగా స్కూల్ నడవటం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు గడ్డిపాటి శ్రీనివాసరావు, కాసా అశోక్ కుమార్, మున్నంగి వెంకటసుబ్బయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవని, కృష్ణంశెట్టి పార్వతి, స్కూలు ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు



మాట్లాడుతున్న పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజానికానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు 2వ రోజు ఆదివారమూ కొనసాగాయి. ఈ తరగతులకు ముఖ్య ఉపన్యాసకులుగా పూనాటి ఆంజనేయులు, అర్.రఘు పాల్గొన్నారు. తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో మున్సిపాలిటీల్లో చేపట్టిన టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణం సగం కూడా పూర్తి కాలేదున్నారు. ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, చీమకుర్తి, గిద్దలూరు, పొదిలి, దర్శి, మున్సిపల్ పట్టణాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి ఉద్దేశించిన మంచినీటి పథకాలకు జగనన్న ప్రభుత్వ నిధులు కేటాయించలేదని విమర్శించారు, మార్కాపురం మెడికల్ కాలేజీ, ఒంగోలు రిమ్స్ సూపర్ స్పెషాలిటీ, ప్రకాశం యూనివర్సిటీ నిర్మాణాలు వేగంగా జరగడం లేదన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఆర్.రఘు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక అభివద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, వి.ఆంజనేయులు, సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

నిధుల్లేకుండా..

అక్టోబర్ నాటికి నీళ్లు ఎలా ఇస్తారు..?

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్దయ్య



మాట్లాడుతున్న సిద్దయ్య

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిర్లక్ష్యం ప్రదర్శించారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్దయ్య ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు ఇస్తామని గత ఎన్నికల్లో చెప్పినట్లు గుర్తు చేశారు. అది నాలుగేళ్లు దాటి పోయిందన్నారు. అయినప్పటికీ వెలిగొండ ప్రాజెక్టు పనులు మాత్రం ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదన్నారు. చివరగా వచ్చే అక్టోబర్‌లో నీళ్లు ఇస్తామని సిఎం జగన్ చెప్పారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు ఇవ్వకుండా... ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన ముంపు బాధితులకు ప్యాకేజి ఇవ్వకుండా వచ్చే అక్టోబర్‌లో నీళ్లు ఎలా విడుదల చేస్తారని ఆయన ప్రశ్నించారు.

సిపిఎం శాఖ కార్యదర్శులకు రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో ప్రకాశం జిల్లా ప్రకాశించాలంటే వెలుగొండ ప్రాజెక్టు తప్ప మరొకటి లేదని, దాన్ని 2023 అక్టోబర్ నాటికి పూర్తి చేసి నీరు పారిస్తానని చెప్పారని గుర్తు చేశారు. మాట తప్పను... మడమ తిప్పనని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అక్టోబర్ నాటికి నీటిని విడుదల చేసి మాట నిలుపుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, రూ. పదివేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని సిద్దయ్య డిమాండ్ చేశారు. అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే రహదారి నిర్మాణం ప్రారంభ దశలోనే ఉందన్నారు. ఇవి పూర్తి కావాలన్నా జిల్లా సమగ్ర అభివద్ధి చెందాలన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశవాద వైఖరి విడనాడి రూ. పది వేలకోట్లు కేటాయించాలని కోరారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్‌గా ఊసా వెంకటేశ్వర్లు వ్యవహరించారు. తరగతుల్లో జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రమేష్, డి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి.రంగారావు, బి.రఘురామ్, డికెం. రఫీ, గుమ్మా బాలనాగయ్య, టి.తిరపతయ్య, పి.కేశవరావు, కె.మాల్యాద్రి, టి.ఆవులయ్య పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల అభ్యున్నతే లక్ష్యం

- 802.73 కోట్ల బ్యాంక్ లింకేజీ
- 1.06 లక్షల మందికి పెన్షను కానుక
- డిఆర్‌డిఎ పీడీ టి.రవికుమార్



ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్వయం సహాయక సంఘాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైఎస్ఆర్ కెపి ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 802.73 కోట్లు బ్యాంక్ లింకేజీలో రుణాలు అందజేశామన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో 1,06 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామన్నారు. వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ సున్నా వడ్డీ, స్త్రీ నిధి పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాలను బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైఎస్ఆర్ కెపి ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రజాశక్తికి వివరించారు. అవన్నీ ఆయన మాటలల్లోనే...

కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- వైఎస్ఆర్ కెపి ద్వారా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తున్నాం. పేదరిక నిర్మూలనలో భాగంగా సంస్థాగత నిర్మాణంలో మహిళలం దరిని స్వయం సహాయక బందాలుగా ఏర్పాటు చేస్తున్నాం. ఒక గ్రామంలోని సంఘాలన్నిటిని, గ్రామ సంఘాలుగా ఏర్పాటు చేసే ఒక మండల పరిధిలో ఈ గ్రామ సంఘాలన్నిటిని మండల సమాఖ్యలు ఏర్పాటు చేస్తున్నాం. జిల్లాలోని 38 మండలాల పరిధిలో 13 మండల సమాఖ్యలు, గ్రామ సంఘాలు 569, మొత్తం స్వయం సహాయ సంఘాలు 1,73,522 ఉన్నాయి. ఎస్‌సి స్వయం సహాయక సంఘాలు 4272 ఉండగా అందులో 45,271 మంది సభ్యులు ఉన్నారు. ఎస్‌టి స్వయం సహాయక సంఘాలు 625 ఉండగా, 8232 మంది సభ్యులు ఉన్నారు. బీసీ స్వయం సహాయక సంఘాలు 6773 ఉండగా 60,374 మంది సభ్యులు, ఒసి సంఘాలు 4773 ఉండగా 51743 మంది సభ్యులు, మైనార్టీ సంఘాలు 795 ఉండగా, 7902 మంది సభ్యులు ఉన్నారు.

1.06 లక్షల మందికి పెన్షన్ కానుక

వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకంలో జూన్‌కు సంబంధించి 1,06,624 మంది లబ్ధి దారులకు రూ. 29.09 కోట్ల నగదు పంపిణీ చేశాం. బ్యాంక్ లింకేజీలో 2022-23 సంవత్సరానికి ఇప్పటి వరకు 12,534 స్వయం సహాయక సంఘాలకు 802.73 కోట్లు పంపిణీ చేశాం.

చిరువ్యాపారులకు జగనన్న తోడు

జగనన్న తోడు పథకంలో సంప్రదాయ వృత్తిదారులు, చిరు వ్యాపారులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకు ద్వారా రూ.10 వేలు రుణ సహాయం ప్రభుత్వం అందిస్తోంది.

ముఖాముఖి

జిల్లాలో జగనన్న తోడు పథకంలో 6వ విడత 2222 మందికి రూ.2.22 కోట్లు వారి ఖాతాలలో జమ చేశాం. స్త్రీ నిధిలో 2023-24 సంవత్సరానికి 14,724 సభ్యులకు 72.7 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 2460 మంది సభ్యులకు రూ.8.05 కోట్లు విడుదల చేశాం

డ్వాక్రా రుణమాఫీకి ఆసరా

వైఎస్ఆర్ ఆసరా పథకంలో డ్వాక్రా రుణమాఫీ కోసం 2019 వరకు ఉన్న అప్పు నిల్వను 13,123 గ్రూపులకు రూ.460.72 కోట్లు నాలుగు విడతలుగా ప్రభుత్వం చెల్లించనుంది. 2020 సెప్టెంబర్‌లో మొదటి విడతగా రూ.114.42 కోట్లు, 2021 అక్టోబర్‌లో రెండో విడతగా 115.39 కోట్లు, 2023 మార్చిలో 115.17 కోట్లు మొత్తం 345.54 కోట్లు చెల్లించారు.

వైఎస్ఆర్ చేయూతతో ఆర్థిక సాధికారత

వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ మహిళలు ఆర్థిక సాధి కారత కోసం సంవత్సరానికి రూ.18,750 చొప్పున అందజేస్తున్నారు. నాలుగేళ్ళలో ఒక్కొక్కరికి రూ.75 వేలు ఆర్థిక సాయం అందుతుంది. జిల్లాలో వైఎస్ఆర్ చేయూత పథకంలో మొదటి విడతగా 37,262 మందికి రూ.69.86 కోట్లు, రెండో విడతగా 73.05 కోట్లు ఆర్థిక సాయం అందించాం.

వైఎస్ఆర్ బీమాలో 3.33 కోట్లు పంపిణీ

వైఎస్ఆర్ బీమా పథకాన్ని 2021 జూలై 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రమాదవశాత్తు మరణం లేదా పూర్తి అంగవైకల్యం జరిగిన కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు, సహజ మరణంతో కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం.